# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 01 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 94

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




వరుసగా మూడో రోజు

## నష్టాల్లో మార్కెట్లు



# సిరిసిల్ల గడీని కూల్చేస్తాం

సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సిఎం రేవంత్ కేసీఆర్ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విమర్శలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తా.. కరీంనగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టరేట్ నూతన భవన సముదాయం ప్రారంభం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరణ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ శ్రీకారం

బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేక పోయిందని విమర్శించారు.



2లో

- సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- గత ప్రభుత్వం సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ది
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు



## రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

హైదారాబాద్, తెలంగాణ విద్యుత్ రంగంలో సింగరేణి-రాజస్థాన్ ఒప్పందం మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో రాజస్థాన్‌కు వాటా ఇవ్వడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి అని.. దాని పెట్టుబడులు, వనరులు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు ఎందుకు వినియోగించాలంటూ ప్రశ్నించారు.

బొగ్గు, నీళ్లు, స్థలం మనది..

రాజస్థాన్‌తో ఒప్పందం ఎందుకు?

రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూటి ప్రశ్న?

సిరిసిల్ల ఏమైనా ఏమైనా శత్రు రాజ్యమా?

పోలీసు బందోబస్తుతో సిరిసిల్లకు రావడమా!




2లో

## అదనపు డిక్లరేషన్ తొలగింపు

ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఫారం-6లో కీలక మార్పు చేసిన ఈసీ

సర్ పూర్తయిన రాష్ట్రాలకు వర్తింపు



## కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ దారినే కాంగ్రెస్

- రూ.900 కోట్లు ఖర్చు చేస్తే నీటి సమస్య వచ్చేది కాదు
- కేంద్ర సంపూర్ణ సహకారం ఉంది
- ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ. 1,36,000 కోట్లు ఖర్చు చేశారని, జూరాల కింద రిజర్వాయర్లు నిర్మించి ఉంటే సమస్య తీరేదన్నారు. కేవలం రూ 900 కోట్లు ఖర్చు చేసి నెట్టెంపాడు, డిండి, కల్వకుర్తి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో నీటి సమస్యే ఉండేది కాదని, రిజర్వాయర్లకు కేంద్రం నుంచి అనుమతులు కూడా ఉన్నాయని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో నేను సిఎం అభ్యర్థిని కాదు

మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారు

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉండబోదు

రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదారాబాద్, సెప్టెంబర్ 30 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ

-మిగతా 2 లో..



యూపీ పోలీసు విభాగాన్ని

## రద్దు చేస్తాం

అన్ని కేసులు సీబీఐకి అప్పగిస్తాం

యూపీ పోలీసులపై సుప్రీం ఆగ్రహం

పోలీసుల దర్యాప్తు తీరుపై తీవ్ర అసహనం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 : ఉత్తరప్రదేశ్ పోలీసుల దర్యాప్తు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అవసరమైతే యూపీ పోలీసు విభాగాన్నే రద్దు చేసి, రాష్ట్రంలోని అన్ని కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక క్రిమినల్ కేసులో పోలీసులు అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని గమనించిన న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవాలతో కూడిన ధర్మాసనం ఒక మహిళ

-మిగతా 2 లో..




## అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు

అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన..

కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు

ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు.

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 : అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల

-మిగతా 2 లో..

## 22ఏలో మరిన్ని ఆస్తుల రిజిస్ట్రేషన్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

నిషేధిత ఆస్తుల జాబితాపై పునఃపరిశీలన

22ఏలోని నిషేధిత జాబితా పరిధిలో ఉన్న పలు రకాల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం మరింత ఉపశమనం కల్పించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందిన లేదా కోర్టు తీర్పులు ఉన్న ఆస్తులను సెక్షన్ 22ఏ పరిమితి నుంచి మినహాయించి రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తున్న విధానాన్నే ఇప్పుడు సెక్షన్ 22ఏ(1)బి కింద ఉన్న ఆస్తులకు కూడా వర్తింపజేయాలని సర్కార్? నిర్ణయించింది. ఈ మేరకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం దీనికి సంబంధించిన మెమోను జారీ చేశారు.

హైదారాబాద్, సెప్టెంబర్ 30 : సెక్షన్ 22ఏకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఇటీవల శాసనసభ సమావేశాల్లో ప్రకటించారు. ఈ క్రమంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) పరిధిలోని ఆస్తులు, సింగరేణి భూములతో పాటు ఎల్బీ నగర్ ప్రాంతంలోని ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు సైతం జారీ చేశారు. దీనికి కొనసాగింపుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ఇతర స్థలాలు,

-మిగతా 2 లో..

వేగుచుక్క



## ట్రంప్-మోదీ ఫోన్ సంభాషణ

(మొదటిపేజీ తరువాయి)

సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలు కొనసాగుతున్న తరుణంలో ఈ ఫోన్ కాల్ చర్చ జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తించింది. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన భద్రతా ఒప్పందాల అమలుపై నేతలిద్దరూ సమాలోచనలు జరిపినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. సైనిక రంగంలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఇరు దేశాల రక్షణ పరిశ్రమల అనుసంధానాన్ని వేగవంతం చేయడంపై చర్చించారు. రక్షణ రంగంతో పాటు అత్యాధునిక సాంకేతికతల బదిలీ, కృత్రిమ మేధ, పరిశోధనలలో సంయుక్తంగా అడుగులు వేయడంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఇంధన రంగంలో దేశ భద్రతను పటిష్టం చేసుకుంటూనే వాణిజ్య విస్తరణకు ఉన్న అవకాశాలను ఇరు దేశాలు సమీక్షించాయి. ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులు, సహజ వనరుల సరఫరాలో స్థిరత్వాన్ని సాధించేందుకు పరస్పర సహకారం కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వాణిజ్య సుంకాలు, మార్కెట్ భాగస్వామ్యంపై ఉన్న సవాళ్లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని భావించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (కాంప్రిహెన్సివ్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్) నూతన శిఖరాలకు చేర్చేందుకు నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. ప్రపంచ శాంతి, ప్రాంతీయ సుస్థిరత కోసం ఇరు దేశాల బలమైన మైత్రి ఎంతో కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ, పారిశ్రామిక స్థాయిలలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## 22ఏలో మరిన్ని ఆస్తుల రిజిస్ట్రేషన్

(మొదటిపేజీ తరువాయి)

చెరువులు, కుంటలు, కాలువలు, ప్రభుత్వ మిగులు భూముల వంటి తదితర సెక్షన్ 22ఏ(1)బి పరిధిలోకి వచ్చే ఆస్తులపై మరోసారి పరిశీలన చేయనున్నారు. కోర్టు తీర్పులతో పాటు జీహెచ్?ఎంసీ, హెచ్?ఎండీఏ సంస్థలు లేదా ఇతర స్థానిక అధికారుల నుంచి 22ఏ(1)బి ఆస్తులకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్‌కు అర్హత కల్పించనున్నారు. ఇలాంటి ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయాలని జిల్లా రిజిస్ట్రార్లు, సబ్? రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్? మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక మందికి ఉపశమనం కలిగిస్తుందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 24వ తేదీ నుంచి ఈ తరహా రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ మినహాయింపులు వర్తిస్తాయని అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## యూపీ పోలీసు విభాగాన్ని రద్దు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. తనపై దాడికి యత్నించిన ఒక మోటార్ సైకిలిస్టును పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే, వారు మాత్రం గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై యూపీ పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్‌పై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "నిందితుడిని ఘటనా స్థలంలోనే పట్టుకున్నప్పుడు, గుర్తుతెలియని వ్యక్తిపై ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు? ఇలా చేస్తే ప్రజలకు పోలీసులపై నమ్మకం ఎలా ఉంటుంది?" అని ధర్మాసనం ప్రశ్నించింది. "మీ ప్రతి పనిలో ఒక అజెండా కనిపిస్తోంది. ఈ అసంబద్ధతకు ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట పడాలి. యూపీ పోలీసులను రద్దు చేసి, అన్ని కేసులను సీబీఐకి అప్పగించడమే మేలు" అని తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈ కేసులో పోలీసులు వ్యవహరించిన తీరుపై సరైన వివరణతో మరో అఫిడవిట్ దాఖలు చేయాలని, తదుపరి విచారణకు సంబంధిత పోలీస్ అధికారి వ్యక్తిగతంగా హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## వచ్చే ఎన్నికల్లో సిఎం అభ్యర్థిని నేను కాదు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్.. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోక్‌సభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజాప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవసరాన్ని పూర్తిగా వ్యతిరేకించడం లేదని కేటీఆర్ చెప్పారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సవరించడం అవసరమేనని పేర్కొన్నారు. అయితే ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే అత్యధిక ఓటర్ల తొలగింపు జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై తమ పార్టీ ఎన్నికల సంఘాన్ని సంప్రదించిందని.. అన్ని వర్గాలతో చర్చించి పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 2 ఏళ్ల సమయం ఉందని పేర్కొన్న కేటీఆర్.. అందువల్ల తమకు న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. ఎన్నికల ముందు ఎస్ఐఆర్ జరిగితే ఎదురయ్యే సమస్యలతో పోలిస్తే ప్రస్తుతం తమకు చట్టపరంగా ప్రశ్నించే సమయం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# సిరిసిల్ల గడీని కూల్చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు,



ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలవాల్సి ఉంటున్నారు. రాష్ట్రంలోని దాదాపు పదిన్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4 కోట్ల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బలమైన వారధులుగా ప్రభుత్వ ఉద్యోగులు నిలుస్తున్నారని కొనియాడారు.

## అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

(మొదటిపేజీ తరువాయి)

సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్? కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస?థలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న ఢిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు.

ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సైతం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా మండిపడ్డారు. దేశంలో జీవితకాల సంపూర్ణ చట్టపరమైన రక్షణను అనుభవిస్తున్న ఏకైక పౌరుడు జ్ఞానేష్ కుమార్ అని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.

## రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి అని.. దాని పెట్టుబడులు, వనరులు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు ఎందుకు వినియోగించాలంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు లేఖలో ప్రధానంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రస్తావించారు. ఈ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచే అందుబాటులో ఉందని.. నీటి అవసరాలను సమీపంలోని గోదావరి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. ప్లాంట్ ఉన్న స్థలం కూడా తెలంగాణలోనే ఉన్నందున ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌పై రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సింగరేణి, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీయూఎన్ఎల్) మధ్య కుదిరిన ఒప్పం దం ప్రకారం.. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యు త్ ప్రాజెక్టును చేపట్టే ప్రతిపాదన ఉంది. ఇందులో తెలంగాణ, రాజస్థాన్‌కు చెరో 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపు ఉంటుందని ఒప్పంద సమయంలో వెల్లడించారు. ఈ నేపథ్యం లోనే బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది.. కానీ ఇక్కడ ఉత్పత్తయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌లో వాటా రాజస్థాన్‌కు ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సింగరేణి-ఆర్‌వీయూ ఎన్ఎల్ భాగస్వామ్యంలో చేపట్టే విద్యుత్, సౌర ప్రాజెక్టులకు కలిపి సుమారు రూ.22 వేల కోట్ల పెట్టుబడి ఉంటుందని ఒప్పందం సమయంలో ప్రకటించారు. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదన కూడా ఇందులో ఉంది. ఈ పెట్టుబడిలో సింగరేణి వనరులను రాజస్థాన్ అభివృద్ధికి మళ్లించాల్సిన అవసరం ఏముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలోనే విద్యుత్ అవసరాలు ఉన్న సమయంలో ఇతర రాష్ట్రానికి విద్యుత్ కేటాయించే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కనీసం 7, 8 గంటల విద్యుత్ కూడా అందని పరిస్థితులు ఉన్నాయని ఆయన విమర్శించారు. విద్యుత్ కొరత, పవర్ హాలిడేల వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ నిర్వహణపై ప్రశ్నలు సంధించారు. విద్యుత్ వ్యవస్థలో తమ ప్రభుత్వ వైఫల్యాలను వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో వంటి కారణాలపై నెట్టివేయడం సరికాదని అన్నారు. అలాగే యాదా ద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు నాణ్యమైన బొగ్గు అందించాల్సి ఉండగా తక్కువ గ్రేడ్ బొగ్గు వినియోగిస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారు. కొత్తగూడెం, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అంతరాయాలకు కూడా ప్రభుత్వ నిర్వహణే కారణమని విమర్శించారు. ఇవన్నీ హరీశ్‌రావు చేసిన ఆరోపణలేనని.. వాటిపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా ఎన్టీపీసీ నుంచి తెలంగాణకు లభించాల్సిన విద్యుత్ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్రానికి అదనపు భారం లేకుండా అందుబాటులోకి వచ్చే 1600 మెగావాట్ల విద్యుత్‌ను ఎందుకు వినియోగించుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ కేంద్రాల్లో తగినంత బొగ్గు నిల్వలు లేకపోవడంపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని, ఇది ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. సింగరేణి-రాజస్థాన్ విద్యుత్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని హరీశ్‌రావు.. సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. రాష్ట్రంలోని రైతులు, ప్రజల విద్యుత్ అవసరాలను ముందుగా తీర్చిన తర్వాతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఒప్పందాన్ని రద్దు చేయకపోతే రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని చేపడుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సౌర ప్రాజెక్టును చేపట్టేలా ఒప్పందం చేసుకున్నారు. కాగా సిరిసిల్ల కేంద్రంగా తెలంగాణ రాజకీయాల్లో మరోసారి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్లలో పర్యటిస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఎమ్మెల్యేగా రాకముందు సిరిసిల్ల ఎలా ఉండేది.. ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఎలాంటి మార్పులు వచ్చాయో అక్కడి ప్రజలను అడిగి తెలుసుకోవాలని రేవంత్‌రెడ్డికి చురకలు అంటించారు. సిరిసిల్ల ఏమైనా శత్రు రాజ్యమా అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రజలకు సేవ చేయడానికి ప్రాంతాలకు వెళ్తారని.. దండయాత్ర చేయడానికి కాదని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల తెలంగాణలోనే ఉందని.. అక్కడికి వెళ్లేందుకు ఇంత భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు, నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. సీఎం పర్యటనకు ముందు సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. బయట నుంచి కొంతమందిని తీసుకొచ్చినా, సివిల్ డ్రెస్‌లో పోలీసులను మోహరించినా సిరిసిల్ల ప్రజల అభిప్రాయాలను మార్చలేరని అన్నారు. చేనేత కార్మికులకు కేసీఆర్, కేటీఆర్ ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలను కూడా హరీశ్‌రావు ప్రస్తావించారు. మానేరు పరివాహక ప్రాంతంలో నిర్మించిన చెక్‌డ్యామ్‌ల వల్ల సాగు విస్తీర్ణం పెరిగిందని, పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. 'రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వచ్చి చూసి నేర్చుకోవాలి' అంటూ హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

## చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం

### ఎలాంటి మార్పు లేదని ప్రకటించిన కేంద్ర ఆర్థిక శాఖ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.




## అదనపు డిక్లరేషన్ తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

సర్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇకపై ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సాధారణ ఫారం-6ను మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్? ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం అదనపు డిక్లరేషన్ అందుబాటులో ఉంది. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే దరఖాస్తుదారులు తాము లేదా తమ తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు గతంలో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాల్లో ఉన్నారనే వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ అదనపు ప్రకటనను సర్? ప్రక్రియలో భాగంగానే ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే సవరణ పూర్తయిన ప్రాంతాల్లో దాని అవసరం ఉండదని స్పష్టం చేస్తూ తాజాగా ఆప్షన్‌ను తొలగించింది. సర్? పూర్తయిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్?ను ఈసీఐనెట్? యాప్?, పోర్టల్ నుంచి తొలగించారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) వెబ్‌సైట్లలోనూ ఇదే మార్పు చేశారు. ఇక ఆయా రాష్ట్రాల్లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పౌరులు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారం-6లో అవసరమైన వివరాలను మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఫారం- 6కు జత చేసిన అదనపు డిక్లరేషన్ కేవలం సర్? ప్రక్రియ కోసమేనని అందులో ఈసీ పేర్కొంది. సర్? అమలు లేని సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం వర్తించే సాధారణ ఫారమ్‌లనే ఉపయోగిస్తామని స్పష్టం చేసింది. దీంతో సర్ పూర్తయిన ప్రాంతాల్లో సాధారణ ఫారం-6 ప్రక్రియకు తిరిగి వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియలో అదనపు సర్ వివరాలను అడగడం ఇకపై ఉండదు. ఫారం-6కు సంబంధించిన మార్పులపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు రావటం ఇటీవల వివాదాస్పదంగా మారింది. ఫారం-6లో చేసిన మార్పుల అంశం గతంలో ఎన్నికల సంఘంలోనే చర్చనీయాంశమైంది. ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు అర్హులైన భారతీయ పౌరులు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారమ్‌గానే ఫారం-6ను రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 నిర్దేశిస్తుంది. ఈ ఫారమ్‌లో మార్పులు చేయడంపై ఎన్నికల కమిషనర్ వివేక్ జోషి,సుఖ్‌బీర్ సింగ్ సంధు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిబంధనల ద్వారా నిర్దేశించిన ఫారమ్‌ను సంబంధిత నిబంధనలను సవరించకుండా మార్చలేదని, అలాగే ఈసీఐనెట్?లో ఫారం-6 దరఖాస్తు ప్రక్రియకు సర్?కు సంబంధించిన అదనపు డిక్లరేషన్‌ను జత చేయడంపైనా సంధు అభ్యంతరం వ్యక్తం చేశారు.

వేగుచుక్క



# ఏఐ కాదు.. ఇకపై ఎస్ఐ

- సూపర్ ఇంటెలిజెన్స్‌గా పేరు మార్పు
- డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అధికారిక వ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే పదానికి బదులుగా సూపర్ ఇంటెలిజెన్స్ అనే పదాన్ని ఉపయోగించాలని ఆదేశిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వైట్‌హౌస్‌లో టెక్ దిగ్గజాలతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో 'సూపర్ ఇంటెలిజెన్స్? శకానికి నాంది' అనే పేరుతో ఉత్తర్వును జారీ చేశారు. దీని ప్రకారం చట్టం అనుమతించే మేరకు అమెరికా ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో ఇకపై ఏఐ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్? పదాల స్థానంలో ఎస్?ఐ, సూపర్ ఇంటెలిజెన్స్ పదాలను ఉపయోగించాల్సి ఉంటుంది. అలాగే కృత్రిమ మేధ సాంకేతికతపై అంతర్గత, బాహ్య సమీక్షలు నిర్వహించేందుకు టెక్ సంస్థల సీఈఓలు ఒక స్వచ్ఛంద ఒప్పందంపై సంతకం చేసినట్లు ట్రంప్ ప్రకటించారు. కొత్త ఉత్తర్వు ప్రకారం అమెరికా ఫెడరల్ ప్రభుత్వంలోని అన్ని ఎగ్జిక్యూటివ్ విభాగాలు, ఏజెన్సీలు తమ అధికారిక కమ్యూనికేషన్లలో సూపర్ ఇంటెలిజెన్స్, ఎస్?ఐ పదాలను ఉపయోగించాలి. ప్రభుత్వ వెబ్‌సైట్లు, ప్రజా ప్రకటనలు, నివేదికలు, పరిపాలనా విధాన పత్రాలు, ఇతర అధికారిక సమాచారంలోనూ ఇదే పదాన్ని అమలు చేయాలని ఆదేశించింది. అయితే ఈ మార్పు గతంలో జారీ చేసిన నిబంధనలకు వర్తించదని ఉత్తర్వు స్పష్టం చేసింది. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఒప్పందాలు, గ్రాంట్లు, గతంలో భద్రపరిచిన రికార్డులు, ఆర్కైవ్ పత్రాలను వెనక్కి వెళ్లి మార్చాల్సిన అవసరం లేదని పేర్కొంది. కొత్త పదాన్ని అధికారికంగా అమలు చేసే ప్రక్రియలో భాగంగా మరో కీలక అంశాన్ని కూడా ఉత్తర్వులో చేర్చారు. అమెరికా చట్టంలోని టైటిల్?15లో ప్రస్తుతం ఉన్న తాత్కాలికంగా ఎస్?ఐకు వర్తింపజేయాలని నిర్ణయించారు. అదే సమయంలో ఎస్?ఐకు ప్రత్యేకమైన, కొత్త చట్టపరమైన నిర్వచనాన్ని రూపొందించే ప్రక్రియను ప్రారంభించారు. ఇందుకోసం ప్రెసిడెంట్‌కు సైన్స్ అండ్ టెక్నాలజీ వ్యవహారాల్లో సహాయకుడిగా ఉన్న అధికారి 60 రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. కొత్త నిర్వచనంతో పాటు ఇప్పటికే ఉన్న అమెరికా చట్టాల్లో అవసరమైన మార్పులను కూడా సూచించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏఐ స్థానంలో ఎస్?ఐ అనే పదాన్ని తీసుకురావడానికి సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులను ట్రంప్ ప్రభుత్వం కారణంగా చూపింది. ప్రస్తుత తరం అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు మానవ మేధస్సులోని కొన్ని అంశాలను అనుకరించడం లేదా ఆటోమేట్ చేయడానికే పరిమితం కాలేదని ఉత్తర్వులో పేర్కొంది. అవి మానవుల సృజనాత్మకతను మరింత విస్తరించడంతో పాటు కొత్త ఆలోచనలు, పరిశోధనలకు దోహదం చేస్తున్నాయని తెలిపింది. సైన్స్, వైద్యం సహా అనేక రంగాల్లో ఇప్పటివరకు సాధ్యం కాని పనులను సాధించే అవకాశాలను ఇవి కల్పిస్తున్నాయని పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో సుమారు 70 ఏళ్ల క్రితం ఏర్పడిన ఏఐ అనే పదం ఆధునిక సామర్థ్యాలకు పూర్తి ప్రతిబింబం కాదన్నది ట్రంప్ ప్రభుత్వ వాదన. ఈ నిర్ణయానికి ముందు వైట్‌హౌస్‌లో ట్రంప్ టెక్నాలజీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. ఏఐ అభివృద్ధిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని టెక్ కంపెనీలు అర్థం చేసుకున్నాయని ట్రంప్ తెలిపారు. తాను సెల్ఫ్ పోలీసింగ్‌ను చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏఐ రేసును అమెరికా, చైనా మధ్య పోటీగా అభివర్ణించిన ట్రంప్, ఇందులో వాషింగ్టన్ స్పష్టమైన ఆధిక్యంలో ఉందన్నారు. ఇందులో ఒక విజేత, ఒక పరాజితుడు మాత్రమే ఉంటారని 'రెండో స్థానం' అనేదే ఉండదన్నారు. ఏఐ రేసులో తాము స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నప్పుడు బీజింగ్‌తో కలిసి పనిచేయాల్సిన అవసరం లేదన్నారు.



# పంటలకు కనీస మద్దతు ధర పెంపు

(మొదటిపేజీ తరువాయి)

మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జౌ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ.25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు ?675 చొప్పున పెంపుదల చేశారు. ఆ తర్వాత రేప్‌సీడ్, ఆవాలకు క్వింటాలుకు ?413 చొప్పున పెంచారు. మసూర్ పంటకు క్వింటాలుకు ?390, బార్లీకి (జౌ) క్వింటాలుకు ?136, శనగలకు క్వింటాలుకు ?83, గోధుమలకు క్వింటాలుకు 25 చొప్పున పెంచారు. ఢిల్లీ ట్రాఫిక్ నిర్వహణను మెరుగు చేయడం కోసం 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' తీసుకురావాలని కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 1,529 ట్రాఫిక్ సిగ్నల్స్ స్థిరమైన మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్నాయి. అయితే 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వచ్చిన తర్వాత ఈ సిగ్నల్స్ ట్రాఫిక్ రద్దీకి తగ్గట్లుగా సిగ్నల్ సమయాన్ని అవే అడ్జస్ట్ చేసుకుంటాయి. దీనిని మూడు విడతలలో (ఫేజ్‌లలో) అమలు చేయనున్నామని తెలిపారు. వేర్వేరు కారిడార్లలో వేర్వేరు సమయాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తారు. ఇందుకోసం కేంద్రం 1,790 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌తో కలిపి రెన్యూవబుల్ ఎనర్జీ సరఫరా చేయడం కోసం 1.86 లక్షల కోట్ల అంచనాతో కూడిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ ×××' పథకానికి కూడా మోదీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం ధార' పథకాన్ని తీసుకొచ్చింది. రూ. 1,86,405 కోట్లను ఈ పథకానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక, నూనె గింజల విషయానికొస్తే ఆవాల మద్దతు ధర క్వింటాలుకు రూ. 6,200 నుంచి రూ. 413 పెరిగి రూ. 6,613కి చేరిందని అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు. అలాగే కుసుమలధర గత ఏడాది ఉన్న క్వింటాలుకు రూ. 6,540 నుంచి రూ. 675 పెరిగి రూ. 7,215కి చేరిందన్నారు. 2027-28 మార్కెటింగ్ సంవత్సరంలో 324 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించే మొత్తం విలువ రూ. 90,962 కోట్లుగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సుల ఆధారంగా, ఉత్పత్తి వ్యయం, 'ఎల్ నినో' ప్రభావంపై ఆందోళనలు, అలాగే అంతర్జాతీయ, దేశీయ ధరల పోకడలను పరిగణనలోకి తీసుకుని ఆరు రకాల రబీ పంటలకు కనీస మద్దతు ధర ను వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. 2026-27 పంట సంవత్సరానికి (జులై-జూన్) గోధుమల ఉత్పత్తి లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ 121 మిలియన్ టన్నులుగా నిర్దేశించింది. గోధుమ అనేది ప్రధాన రబీ (శీతాకాలపు) పంట. సాధారణంగా అక్టోబర్‌లో విత్తనాలు చల్లడం, ఏప్రిల్‌లో పంట కోత ప్రారంభమవుతాయి.

# నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ
- కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్
- పలు అంశాలపై చర్చ జరిగే అవకాశం
- కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం!?



**హైదారాబాద్, సెప్టెంబర్ 30 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఈ కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ మంత్రివర్గ సమావేశం కావడం విశేషం. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లోని ముఖ్యమైన సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తు చేసుకున్న పేదలు, అర్హులందరికీ త్వరగా లబ్ధి చేకూర్చేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ మార్గాలు, రాబోయే రోజుల్లో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు తదితర అంశాలపై కూడా మంత్రులు సమాలోచనలు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించాల్సిన సాయం, పెండింగ్ బకాయిలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత వేగవంతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని భావిస్తున్నారు. పాలిటెక్నిక్?లను స్కిల్ ?యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

# ఈసీ పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

## సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటన



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, అది తీసుకున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరిస్తోందంటూ విపక్షాలు, మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే కీలక ప్రకటన చేశారు. ఈసీ పనితీరుకు నిరసనగా అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ముంబయిలోని చారిత్రక శివాజీ పార్క్ వేదికగా 'జైల్ భరో ఆందోళన్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను దీప్కే సమర్థించారు. దేశంలో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని దిప్కే పేర్కొన్నారు. ఈసీ నియంతృత్వ పోకడలు ఆందోళనకరంగా మారాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, ఈసీ పనితీరుపై కొన్ని సంవత్సరాలుగా అనుమానాలు వ్యక్తమవుతున్నా సరైన పరిష్కార మార్గం చూపడంలో ఈసీ విఫలమైందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఇప్పటికే సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, జనవరి 2025 నాటి ఓటర్ల జాబితాను యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా, 2023లో ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లను సాధించేందుకు సీజేపీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, గాంధీ జయంతి రోజున ఈ నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు ముంబై పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా 'జైల్ భరో ఆందోళన్' చేపట్టి తీరుతామని దిప్కే తేల్చిచెప్పారు. పౌరుల గొంతును అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని దీప్కే హెచ్చరించారు. ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 4న ముంబయిలో భారీ కవాతను నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. బైకల్లాలోని రిచర్డ్సన్ క్రుడాస్ వద్ద ఉదయం ప్రారంభమై, బీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఈవీఎం, ఎన్నికల కమిషన్ పనితీరుపై తమ పార్టీ చాలా సంవత్సరాలుగా ప్రశ్నలు లేవనెత్తుతోందని, అయితే ఇంతవరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎలాంటి పార్టీ జెండాలను వాడకుండా త్రివర్ణ పతాకాన్ని మాత్రమే చేతబూని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం ఏ ఒక్క పార్టీకో పరిమితమైనది కాదని, దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంసానికోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా కదలిరావాలని రాజ్ ఠాక్రే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అభిజిత్ దిప్కే తలపెట్టిన 'జైల్ భరో' ఉద్యమానికి తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాగా, ఎస్?ఐఆర్? ప్రక్రియ గురించి కొద్దిరోజుల క్రితం సీజేపీ కీలక హెచ్చరిక జారీ చేసింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్? రాజీనామా చేయకుంటే జంతర్? మంతర్? వద్ద మరోసారి నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపింది. త్వరలో జరగనున్న అన్ని అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్? చేసింది. 'సర్'ను నిలిపివేసి 2025 ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. సర్‌కు సంబంధించిన ఫైళ్లన్నింటినీ సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధీనంలో ఉంచాలని కోరింది.

# 'సీబీటీ' విధానంపై కేంద్రం కసరత్తు!

## వచ్చే ఏడాది నుంచి పరీక్షల్లో మార్పులు

## కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షలకు మొగ్గు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** నీట్ ప్రవేశ పరీక్షను ఇకపై పెన్ అండ్ పేపర్ విధానంలో కాకుండా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలోకి మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది నీట్ పేపర్ లీక్? అయ్యి, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ జాతీయ స్థాయిలో ఈ వైద్య విద్య ప్రవేశ పరీక్షలను సీబీటీ విధానంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో నీట్? పేపర్ లీక్ జరిగిన తర్వాత, వచ్చే ఏడాది నుంచి నీట్? పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతానికి ఈ ప్రణాళిక పరిశీలనలో ఉందని, నందన్ నిలేకని అధ్యక్షతన ఏర్పాటు చేసిన టాస్క్?ఫోర్స్? నుంచి నివేదిక వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సదరు అధికారులు పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రభుత్వ పరీక్ష వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి నందన్ నిలేకని అధ్యక్షతన కేంద్రం ఓ టాస్క్?ఫోర్స్?ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు నీట్ పరీక్షను పెన్ అండ్ పేపర్ విధానంలో నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) ఇప్పటికే చాలా ప్రవేశ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్? టెస్టింగ్ విధానంలో నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ-మెయిన్స్?, సీయూఈటీ- యూజీ, పీజీ, యూజీసీ-నెట్?, సీఎస్?ఐఆర్? యూజీసీ-నెట్? వంటి పరీక్షలను సీబీటీ విధానంలోనే నిర్వహించడం జరుగుతోంది. అందుకే ఈ మౌలిక సదుపాయాల వ్యూహం అమల్లోకి వచ్చిన తర్వాత, అన్ని ప్రవేశ పరీక్షలను ఆన్?లైన్? విధానంలోకి మార్చాలని కేంద్రం ప్రణాళికలు వస్తోందని సంబంధిత అధికారులు తెలిపారు. దేశంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష కేంద్రాల లభ్యత ఒకేలా లేదు. అందుకే ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, అన్ని సెంటర్లలో పరీక్ష ప్రమాణాలు ఒకేలా ఉంచడానికి ఒక ప్రత్యేక వ్యూహాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అయితే ఈ మార్పు వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, మహిళలు, ఇంటర్నెట్? సరిగ్గా లేని ప్రాంతాల అభ్యర్థులపై ఎలాంటి ప్రభావం పడుతుంది? అక్కడ సమకూర్చాల్సిన మౌలిక సదుపాయాలు ఏమిటి? అనే కోణంలో కసరత్తు జరుగుతోంది. దీనిపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నేషనల్ మెడికల్ కమిషన్? (ఎన్?ఎంసీ)లతో సంప్రదింపులు జరుపుతున్నామని, వాటి ఆమోదంతో ముందుకెళ్తామని సదరు అధికారులు తెలిపారు. ఈ ఏడాది నీట్?-యూజీ పేపర్ లీక్ కావడం వల్ల దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఈ వివాదం ఎంతటి తీవ్ర రూపాన్ని దాల్చిందంటే, కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సి వచ్చింది. ఆ మరుసటి రోజు ప్రధాని మోదీ స్పందిస్తూ, ఇకపై పరీక్షల లీకేజీ జరగకుండా ఉండేందుకు, నందన్? నిలేకని అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి టాస్క్?ఫోర్స్?ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ కమిటీ ఇంకా తన తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. వాస్తవానికి నీట్ పరీక్షను ఆన్?లైన్?లో సీబీటీ విధానంలోకి మార్చాలని ముందు నుంచే ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ పేపర్ లీక్? ఉదంతం, నిరసనల తర్వాత ఈ సంస్కరణల ప్రక్రియలో వేగం పెరిగింది! నీట్? పరీక్షకు ఏటా దాదాపు 25 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. కానీ దేశంలోని మొత్తం మెడికల్? కాలేజీల్లో ప్రస్తుతం 1,08,000 ఎంబీబీఎస్? సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇందులో సుమారు 56వేలు సీట్లు ప్రభుత్వ ఆసుపత్రులు/ కాలేజీల్లో ఉండగా, మిగతా 52వేల సీట్లు ప్రైవేటు కాలేజీల్లో ఉండడం గమనార్హం. కేవలం ఎంబీబీఎస్ మాత్రమే కాకుండా బీడీఎస్?, ఆయుర్వేద, యునాని, సిద్ధ వంటి ఇతర వైద్య కోర్సుల అండర్? గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు కూడా ఈ నీట్ ర్యాంకులనే ప్రధాన్యతగా తీసుకుంటారు. అందుకే నీట్? పరీక్ష ఎలా నిర్వహించాలనే దానిపై కేంద్రం తీసుకునే నిర్ణయం లక్షలాది మంది వైద్య విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది.

# డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో కీలక మలుపు

- 8 మందిపై బినామీ చట్టం కింద కేసులు
- దేశంలోనే ఇదే తొలిసారి కేసు నమోదు

**హైదారాబాద్, సెప్టెంబర్ 30 :** అక్రమాస్తుల కేసులో సస్పెండ్ అయిన తెలంగాణ మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి కేసులో సంచలన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే భారీగా ఆస్తులను గుర్తించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ).. ఆ తర్వాత చేపట్టిన దర్యాప్తు ఆధారంగా ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా రంగంలోకి దిగింది. దీంతో ఈ కేసులో దర్యాప్తు సంస్థలు ఏసీబీ, ఐటీ మరింత దూకుడు పెంచాయి. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల చట్టం కింద కేసులు నమోదు చేశాయి. ఇది దేశంలోనే తొలిసారిగా బినామీ లావాదేవీల చట్టం కింద ఇలాంటి కేసుల నమోదు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. జూన్ 27వ తేదీన నమోదైన ఈ కేసులో భాగంగా తెలంగాణ, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లు వంటి ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. మొత్తం 16 ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ దర్యాప్తులో కొన్ని ఆస్తులు ఇతర వ్యక్తుల పేర్లపై ఉన్నప్పటికీ వాటి వెనుక భీమ్‌రెడ్డి పెట్టుబడులు ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. దీంతో బినామీ ఆస్తుల కోణంలోనూ దర్యాప్తును అధికారులు చేపట్టారు. బినామీ ఆస్తులకు సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు ఏసీబీ అధికారులు కోర్టు నుంచి సెర్చ్ వారెంట్లు పొందారు. చార్టర్డ్ అకౌంటెంట్ వెంకటేష్ సహా మొత్తం 8 మంది ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఈ సోదాల్లో ఆస్తులకు సంబంధించిన పత్రాలు, నగదు, బంగారం, ఇతర కీలక ఆధారాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల కొనుగోలుకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. ఆ ఆస్తులకు అసలు యజమాని ఎవరు అనే అంశాలను దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్నాయి. ఏసీబీ దర్యాప్తులో లభించిన సమాచారాన్ని పరిశీలించిన ఐటీ శాఖ.. భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. బినామీ పేర్లపై ఉన్న ఆస్తులకు అసలు పెట్టుబడులు ఎవరివి.. ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలం ఏంటి.. ఆస్తులను ఎవరు కంట్రోల్ చేస్తున్నారు వంటి అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించారు. బినామీ చట్టం కింద నమోదైన కేసుల నేపథ్యంలో సంబంధిత ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దర్యాప్తులో బినామీ లావాదేవీలు నిర్ధారణ అయితే ఆయా ఆస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. భీమ్‌రెడ్డి వ్యవహారంలో ఏసీబీ ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పైగా ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భూములు, ఇళ్లు, ఇతర స్థిరాస్తులతో పాటు బ్యాంకు ఖాతాలు, పెట్టుబడులకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు సమాచారం. బినామీల పేరిట ఉన్న ఆస్తులు కూడా దర్యాప్తులో భాగం కావడంతో మొత్తం ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందా అనే కోణంలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ కేసులో సుమారు 57 రోజుల పాటు భీమ్‌రెడ్డి చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ 1వ తేదీన బెయిల్‌పై విడుదల అయ్యారు. అయితే ఆయనపై నమోదైన కేసులో దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ప్రస్తుతం ఏసీబీతో పాటు ఐటీ అధికారులు కూడా బినామీ ఆస్తులపై దృష్టి పెట్టడంతో కేసు మరింత కీలకంగా మారింది. మరోవైపు ఈ వ్యవహారంలో ఈడీ కూడా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



# తాడ్వాయి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే.

**వేగుచుక్క న్యూస్: తాడ్వాయి**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావుసందర్శించారు. రూ"10.30 లక్షలతో కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ టి. శ్రీనివాసరావు ఇక్కడ నెలకొని ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, ల్యాబ్ గదుల కొరత ఉందని ఈ సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే కళాశాలలో జరుగుతున్న విద్యాబోధన, అడ్మిషన్ల పెంపు అధ్యాపకుల సమిష్టి కృషి గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఉద్యోగుల విధి నిర్వహణ పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కళాశాల ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న 'ఫౌజీ' విడుదల వాయిదా పడటంతో.. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' ముందుగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలపై టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. 'ఫౌజీ' డిసెంబరు 3, 2026న విడుదల కావాల్సి ఉండగా.. తాజాగా ఆ తేదీ నుంచి వాయిదా పడినట్లు నిర్మాతలు ప్రకటించారు. కొత్త విడుదల తేదీని ఇంకా వెల్లడించలేదు.

## డింపుల్ హాయతి డెడికేషన్

విక్టరీ వెంకటేశ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్ర ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. తాజాగా విడుదలైన 'నారాయణమ్మ' పాటలో నటి డింపుల్ హాయతి డ్యాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండగా.. ఈ పాట కోసం ఆమె చూపిన అంకితభావంపై దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 'నారాయణమ్మ' జానపద శైలిలో సాగే ఉత్సాహభరితమైన గీతంగా రూపొందింది. ఇందులో డింపుల్ హాయతి తన నృత్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాట చిత్రీకరణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా.. సన్నివేశాలు, నృత్య భంగిమలు పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది. పాట విడుదల కార్యక్రమంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ డింపుల్ హాయతి అంకితభావాన్ని ప్రశంసించారు. ఓ నటిగా పాత్రకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో ఆమె చూపిన కష్టం తెలియజేస్తోందని అభినందించినట్లు సమాచారం. డింపుల్ నృత్యం, తెరపై ఆమె చూపించిన ఉత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

### సినిమాలోనూ అవకాశం?

డింపుల్ హాయతిని కేవలం ప్రత్యేక గీతాల్లో కాకుండా సినిమాల్లోనూ చూడాలని ఉందంటూ త్రివిక్రమ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని పెంచాయి. దీంతో భవిష్యత్తులో తన దర్శకత్వంలో తెరకెక్కే చిత్రంలో డింపుల్‌కు అవకాశం దక్కవచ్చనే చర్చ మొదలైంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.





## 16 ఏళ్లకే ఇంటి నుంచి బయటకు.. శోభిత ఆసక్తికర వ్యాఖ్యలు

అక్కినేని కోడలు, నటి శోభిత ధూళిపాళ తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విష యాల ను వెల్లడించారు. తెనాలికి చెందిన ఆమె తెలుగు సినిమాలతో పాటు హిందీ చిత్రాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నారు. నాగచైతన్యతో ప్రేమ, అనం తరం వివాహంతో తెలుగు ప్రేక్షకు లకు మరింత చేరువయ్యారు. తాజా గా ఓ ఇంట ర్వ్యూలో తన చిన్ననాటి నిర్ణయా లు, సినీ రంగంలోకి వచ్చిన విధానం గురించి ఆమె మాట్లాడా రు. 16 ఏళ్లకే వైజాగ్ నుంచి రైలు ప్రయాణం తనకు 16 ఏళ్ల వయసు ఉ న్నప్పుడే వైజాగ్ నుంచి బ్యాగ్ సర్దుకుని కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కినట్లు శోభిత తెలిపారు. భవిష్య త్తులో ఏం జరుగుతుందో స్పష్టంగా తెలియకపోయినా.. జీవి తంలో ఎదురయ్యే పరిస్థి తులను ధైర్యంగా ఎదుర్కోవాలని అప్పుడే నిర్ణయించు కున్నానని చెప్పారు. మోడలింగ్, నటనపై ఉన్న ఆసక్తి తో చిన్న వయ సులోనే సొంత ఊరి ని వదిలి కొత్త ప్రయాణాన్ని ప్రారం భించినట్లు తెలిపారు.



తల్లిగా మారిన తర్వాత ఎదురైన అనుభవాల గురించి బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కుమారుడు నీర్‌ను ఇంట్లో వదిలి తొలిసారి పని కోసం ప్రయాణించినప్పుడు తీవ్ర అపరాధ భావనకు గురయ్యానని తెలిపారు. ప్రసవం తర్వాత చాలా నెలల పాటు కుమారుడితోనే ఉన్నానని పరిణీతి చెప్పారు. తొలిసారి బిడ్డకు దూరంగా ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో దాదాపు మూడు గంటల పాటు ఏడుస్తూనే ఉన్నానని వెల్లడించారు.

## 'ధర్మన్'లో రామ్ పోతినేని..

సూపర్‌స్టార్ రజినీకాంత్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని అభిమానులను ఆకట్టుకునే వార్త ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'ధర్మన్'లో రామ్ పోతినేని కూడా నటిస్తున్నారనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. ఇప్పటివరకు దీనిపై అధికారిక ప్రకటన లేకపోయినా.. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా పంచుకున్న ఓ ఫొటో ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. 'ధర్మన్' మైసూర్ షెడ్యూల్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను రాశీ ఖన్నా సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అందులో రజినీకాంత్, రాశీ ఖన్నాతో పాటు రామ్ పోతినేని కూడా కనిపించారు. అయితే ఆ ఫొటోను కొద్దిసేపటికే తొలగించినట్లు తెలుస్తోంది.

